విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 02 మార్చి 2025 8 పేజీలు

రాష్ట్ర బడ్జెట్‌పై సీపీఐ ఆగ్రహం

- వెలిగొండకు నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం
- రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్
- బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన సీపీఐ శ్రేణులు
- పలు చోట్ల ధర్నాలు, నిరసనలు
- తహాశీల్దార్లకు వినతిపత్రాలు అందజేత

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా జీవనాధారమైన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం 359 కోట్లు మాత్రమే కేటాయించి జిల్లా ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పశ్చిమ ప్రాంతంలోని పలు మండలాల్లో నిరసనలు తెలిపారు. మార్కాపురంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. సీఎస్‌పురం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం తదితర మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. పలుచోట్ల ర్యాలీలు చేపట్టి స్థానిక తహశీల్దార్లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును గత ప్రభుత్వం పూర్తి చేయకుండానే పూర్తి చేసినట్లు ప్రారంభించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి వెలిగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు తక్షణమే అవసరం ఉన్నా కేవలం బడ్జెట్‌లో 359 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల సీపీఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఈ ప్రాజెక్టు పూర్తయితే 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు సమస్య మిగతా 2 లో ...

పేదరికం లేని సమాజమే లక్ష్యం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. మర్రిపూడి మండలం గార్లపేట గ్రామంలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని ప్రతిపాదనలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. గార్లపేటలో సిమెంటు రోడ్డు కావాలని ప్రజలు కోరారని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డును మంజూరు చేసి త్వరగా నిర్మించామని మంత్రి చెప్పారు. సిమెంట్ రోడ్డుతో పాటు గ్రామంలో అవసరమైన విద్యుత్తు సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు. శివరాత్రి రోజున వీధి దీపాలు వెలిగించి గ్రామస్తులలో నిజమైన పండుగ సంతోషాన్ని నింపామని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. గ్రామంలో తాగునీటి సమస్యకు మూడేళ్లలో శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించారు. కమ్యూనిటీ హాల్ కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, త్వరలోనే దానిని కూడా నిర్మిస్తామని తెలిపారు. స్థానికంగా ప్రజలకు ఏ అవసరము ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కోసం అర్హులకు పశువులను మిగతా 2 లో ...

తప్పుడు పింఛన్ల పాపం ఎవరిది..?

- ○ ధ్రువీకరణ పత్రం ఇచ్చిన అధికారులదా..
- ○ మంజూరు చేసిన పాలకులదా..
- ○ పింఛన్లు తీసుకుంటున్న వ్యక్తులదా..
- ○రద్దు సరే,శిక్ష ఎవరికీ..

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లను పునః పరిశీలించి తప్పుడు పెన్షన్లను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నాటి నుండి ఇన్నాళ్లుగా పెన్షన్లు పొందుతున్న వ్యక్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.అప్పనంగా నెలకు రూ.4000 నుండి రూ.6000 వంకు పొందుతున్న వారికి ఈ నెల నుండి పింఛన్లు రావేమోనని ఆందోళన మొదలైంది.అసలు ఈ పింఛన్ల పాపం ఎవరిది.ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వారికి అనుకూలమైన వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలలో అర్హత ఉన్నా లేకున్నా తమవారికి మంజూరు చేయించుకోవడం పరిపాటిగా మారింది. దీనిలో భాగంగానే ఆధార్ కార్డులో వయసును సరిచేసి అర్హత లేని వారికి కూడా ప్రభుత్వ పథకాలను అందించడంలో మండలంలోని చిన్న నాయకుల దగ్గర నుండి అధికారుల వరకు అందరి ప్రమేయం ఉంది. దీనికి తోడు ప్రభుత్వాలు పింఛన్లను దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచుకుంటూ పోవడంతో అందరికీ వాటిపై ఆశ పెరిగింది.ఆరోగ్యంగా శరీరంలోని అవయవాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ ఏదో ఒక వైకల్యం ఉందని దాక్టర్లను ప్రలోభ పెట్టి సర్టిఫికెట్లను తీసుకొని మండలంలో మిగతా 2 లో ...

పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినులకు ఓపెన్ హౌస్

విశాలాంధ్ర -ఒంగోలు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు.మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన మిగతా 2 లో ...

279జీవో అమలు నిలిపివేయాలని నిరసన

- ❑ కార్మికులకు నష్టం కలిగించే చర్యలు కూటమి ప్రభుత్వం మానుకోవాలి
- ❑ పిఎఫ్,జీతాలు సక్రమంగా అందించండి
- ❑ కార్మికులకు సరైన వసతులు కల్పించాలని డిమాండ్

విశాలాంధ్ర - చీరాల : కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న అప్కాస్ రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కార్మిక వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు,ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్‌లు అన్నారు. శనివారం చీరాల మునిసిపల్ కార్యాలయం వద్ద ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అప్కాస్ సిస్టంను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని,279 జీఓ అమలు చేయాలని ప్రతిపాదించిన మంత్రివర్గ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి దాసు, శామ్యూల్ లు మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం 279జీఓ తీసుకొచ్చి కార్మికులకు సరిగ్గా జీతాలు ఇవ్వకుండా బకాయిలు పెట్టారని నేటికీ ఆయా బకాయిలు చెల్లించలేదన్నారు.గత ప్రభుత్వం అప్కాస్ సిస్టం ఏర్పాటు చేసిన తరువాత కార్మికులకు నెలవారీగా కచ్చితంగా జీతాలు చెల్లిస్తూ పిఎఫ్‌లు సైతం ఖచ్చితంగా చెల్లిస్తున్నారని కూటమి ప్రభుత్వం మళ్ళీ 279జీవో అమలు చేసి కార్మికుల కడుపులు కొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం తెచ్చిన అప్కాస్ పేరు నచ్చకపోతే కూటమి ప్రభుత్వం మరోపేరు పెట్టి కొనసాగించాలని కోరారు. కార్మికులకు రక్షణ కల్పించే అప్కాస్ ను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం మిగతా 2 లో ...

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2000 వేల కోట్ల నిధులను కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది. జూనియర్ అసిస్టెంట్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.359 కోట్లను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.116 కోట్లను కేటాయించింది. ఇలాంటి కేటాయింపులు చేస్తే ప్రాజెక్ట్ ఇంకొక 15 ఏళ్లకి కూడా పూర్తి అవ్వదని., ఇప్పటికే ప్రాజెక్టు ప్రారంభించి 30 సంవత్సరాలు దాటుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్ పునఃసమీక్ష చేసి రూ.2000 కోట్లు కేటాయించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో ప్రజలకు తాగు నీరు, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతల ప్రభాకర్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన నిధులను పున సమీక్ష చేసి రూ. 2000 కోట్లను కేటాయించాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. చేస్తామని వారు హెచ్చరించారు. పేరం రఘునాథరెడ్డి, వజ్రాల సుబ్బారావు, మోహన్ రావు, పాలపర్తి మస్తాన్‌రావు, ఇర్రి వెంకటరెడ్డి, రాగిపాటి సూరిబాబు, సురేష్, అంకమరావు, సుబ్బారావు, శివ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌పై సీపీఐ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

పరిష్కారం అవుతుందని, కరువుతో కూడిన పశ్చిమ ప్రాంతమంతా ప్రాజెక్టు పూర్తయితే ఉపాధి, వ్యవసాయానికి ఊతమిచ్చినట్లు ఉంటుందని తద్వారా ఆ ప్రాంతం అభివృద్ధికి మేలు జరుగుతుందని అన్నారు. అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగిన అతిపెద్ద ప్రాజెక్టులలో వెలుగొండ ప్రాజెక్టు ఒకటని, అలాంటి ఈ ప్రాజెక్టుకు కేవలం 359 కోట్లు మాత్రమే కేటాయించి పోలవరం ప్రాజెక్టుకు 6500 కోట్లు కేటాయింపు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని మరోసారి చంద్రబాబు నాయుడు మోసం చేశారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా విద్య, ఉపాధి, వైద్య రంగాలకు కూడా కేటాయింపు సక్రమంగా జరగలేదని అన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలకు నిధులు పూర్తిస్థాయిలో ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. అధికారం రాకముందు ఒక మాట, అధికారం వచ్చిన తరువాత మరో మాట మార్చడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని అన్నారు. ఇప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టుకు 2వేలు కోట్లు కేటాయించే విధంగా పునఃసమీక్షించాలని సూచించారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

కూడా ఇప్పిస్తామన్నారు. అర్హులైన పశుపోషకులకు గోకులం షెడ్లు ఇస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో బిపిటి బియ్యంతో విద్యార్థులకు భోజనం పెడతామన్నారు. స్థానికంగా ఉన్న చిన్నారుల కోసం మినీ అంగన్వాడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థులు వెళ్లి వచ్చేందుకు ఎలక్ట్రిక్ ఆటోను కూడా సమకూరుస్తామని తెలిపారు. మహిళలందరినీ స్వయం సహాయక సంఘాల గ్రూపులో చేర్పించాలని డీఆర్డీఏ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని గ్రామంలో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేసి నీళ్ళు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర రావు, తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

279జీవో అమలు నిలిపివేయాలని నిరసన

తీసుకున్న 279జీఓ అమలు నిర్ణయం వెనక్కు తీసుకోవాలని లేదంటే మునిసిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా మరో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు. మార్చి 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నాలు నిర్వహిస్తామని,గత నాలుగేళ్లుగా మునిసిపల్ పర్మినెంట్ వర్కర్లకు ఇవ్వవలసిన కొబ్బరి నూనె,సబ్బులు,బట్టలు,బట్టల కుట్టు కూలీ సైతం ఇవ్వలేదన్నారు. చీరాలకు నూతన కమిషనర్ వచ్చాక నాలుగు నెలలుగా అప్పుడు ఇస్తాం,ఇప్పుడు ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా కమిషనర్ చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమ్మె కాలానికి జీతాలు,సంక్రాంతి కానుకగా రూ.1000 చెల్లించాలని డిమాండ్ చేశారు ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ చీరాల అధ్యక్షులు దేవతోటి నాగేశ్వర రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మానికల శ్రీనివాసరావు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల శ్రీనివాసరావు,జిల్లా యూనియన్ కార్యదర్శి దొక్కా మాల్యాద్రి,చీరాల యూనియన్ కార్యదర్శి దొక్కా సురేష్,ఏఐటియూసి నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతున్ని బాబూరావు,బాసి పైడయ్య పొద్దుటూరి సుబ్బారాయుడు, మురికిపూడి నాగేశ్వరరావు,మెరిమ్మా,దొక్కలేయమ్మ,మన్నెం నిర్మల, గుంజి సుజాత,మన్నెం జీవకుమారి,మాచవరపు శ్యామల,గట్టుపల్లి మనిమ్మ,కొండ్రు నయోమి,సరిత,అరుణ,కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పింఛన్ల పాపం ఎవరిది..?

నాయకులతో సిఫార్సు చేయించి నెలకు రూ.6000ల వరకు ప్రభుత్వ సొమ్మును అప్పనంగా తీసుకుంటున్న వ్యక్తుల వద్ద నుండి ప్రభుత్వం రికవరీ చేసి ఆ పెన్షన్ మంజూరు చేసిన అధికారికి, ధ్రువీకరణ పత్రం ఇచ్చిన వైద్యులకు తగిన శిక్షలు వేసిన రోజునే ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా ఉంటాయి.ఇప్పటికి కూడా అంగవైకల్యం ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

అన్న సమాచారంతో ఈ తప్పుడు పెన్షన్లు తీసుకుంటున్న వారంతా స్థానిక నాయకుల వద్దకు చేరి ఏదో విధంగా తమ పింఛను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వ సొమ్మును ఇష్టానుసారంగా ఇలా దోచిపెడుతూ లోటు బడ్జెట్ ఉందని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారు.

ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

-మాదిగ అమరవీరులను జాతి మరిచిపోదు
-ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ జండాల వద్ద కొండబో యినపల్లి నల్లమడు నల్లమడుగుల మల్లపాడు అరివేముల చెర్లోపల్లి ఏకనాపురం పలు గ్రామంలోఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో మాదిగ జాతి భవిష్యత్తు కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులను మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ సిఎస్పురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలబద్ర శీను మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు నేదురుపల్లి బెంజిమెన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర రవి మాదిగ పేర్కొన్నారు. వారు శనివారం కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం లో పల్ళు గ్రామాలలో పర్యటించి ఎస్సీ కాలనీలలో మాదిగ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలు వృధా కావని వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే మాదిగ జాతికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. మాదిగ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రెండు రాష్ట్రాల రాజధానులు అయిన హైదరాబాదు అమరావతి పట్టణాలలో స్తూపం నిర్మించి, ఐదు ఎకరముల స్థలములో మ్యూజియంలో నిర్మించాలని కోరారు. మాదిగ అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా, వారికి అండగా ఉండేలా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు ఒకటి 2024న ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో మాదిగల చిరకాల ఆకాంక్ష, అమరవీరుల త్యాగాలు వారి ఆశించిన ఆశయం, కలలు సాకారం అయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేక ప్రసాదు మేక యాకోబు గంధం సుకుమార్ గంధం సీమోన్ గంధం దేవదానం మేక ప్రకాశం చల్లగాలి యేసు రత్నం మేక కుమార్ సూరి పోగు నారాయణ చల్లగాలి ఇశ్రాయేలు మేక జోసెఫ్ గొల్లపల్లి రాజేష్ మేక సైమన్ మేక జై కుమార్ భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

క్విస్ కళాశాలలో విద్యార్థినులకు పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు: మార్చి 8న ఉమెన్స్ డే పురస్కరించుకుని జేఎన్ టీయూ కాకినాడ ఆధ్వర్యంలో విద్యార్థినులకు, మహిళా ఉపాధ్యాయురాళ్లకు శనివారం వివిధ పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి క్విస్ కళాశాలలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. పాటలు, డ్యాన్స్, మ్యూజికల్ చైర్స్, ఖోఖో, ఉపన్యాసం, చదరంగం పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో జేఎన్ టీయూ కాకినాడ పరిధిలో ఉన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయురాలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సామాజిక కార్యకర్త సాధినేని యామిని శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. మన దేశ చరిత్రలో ఎంతోమంది గొప్ప గొప్ప రాణులు ఉన్నారని, ఎంతోమంది గొప్ప మహిళలు చాలా త్యాగాలు చేశారని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కల్చరల్స్ డీన్ నవనీత కృష్ణన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్విస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి , ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శ్రీ గాయత్రి దేవి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినులకు ఓపెన్ హౌస్

మొదటి పేజీ తరువాయి

కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని అనాథరైజ్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 తెలియజేశారు.

జవహర్ నవోదయ విద్యాలయం 36 వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు: జవహర్ నవోదయ విద్యాలయ 36వ వార్షికోత్సవం విద్యాలయ సమావేశ మందిరంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా ఒంగోలు మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.ఎన్ ఉపేంద్ర కుమార్ హాజరయ్యారు. వారికి విద్యాలయం ప్రధాచార్యులు వి. కె. గీతాలక్ష్మి ,ఉప ప్రధానాచార్యులు సి. శివరాం , అధ్యాపకులు, విద్యార్థులు సాదర స్వాగతం పలికారు.దీప ప్రజ్వలన చేసారు. ముఖ్య అతిధులు ఆటల పోటీల్లోను, పరీక్షా ఫలితాల్లోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

ఎంపీ కలిశెట్టికి సన్మానం

విశాలాంధ్ర-పామూరు : విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కొప్పుల్లి సురేష్ లను శనివారం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం మర్యాపూర్వకంగా కలిసి శాలవ తో సత్కరించారు. అప్పల నాయుడు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సందర్శించుటకు మాలకొండవచ్చారు. నీరుకట్టు రసూల్, పుప్పాల రామమూర్తి, ఈర్ల నరసింహారావు,గాడి మాలకొండయ్య, తదితరులున్నారు.

పశువుల షెడ్ల నిర్మాణం పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులకు ఉపయోగకరంగా పశువుల షెడ్లను నిర్మాణం చేసుకున్నారని ఎంపీడీవో షేక్. మహబూబ్ బాషా అన్నారు. శనివారం గుమ్మల కర్ర రైతు నిర్మించుకున్న షెడ్డును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధులతో నిర్మించుకొనుచున్న ఈ నిర్మాణాలు రైతులకు మేలుకలిగే విధంగా ఉన్నాయని తెలిపారు. మండలానికి కేటాయించిన 25యూనిట్ లకు గాను 25 యూనిట్లు నిర్మాణం పూర్తి చేసుకొనుట ఎంతో సంతోషకరమైన విషయం అని, ప్రభుత్వం ద్వారా లభించే పథకాలను సద్వినియోగం చేసుకొనుట వలన అధిక నిధులు కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసనాయక్, రైతు లు రామచంద్రయ్య శెట్టి, ముక్కు శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడా గుండె పల్లి నల్లగుంట్ల గ్రామాలలో శని వారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి,ఈఓఆర్డి బ్రహ్మయ్య పెన్షన్ పంపిణీ కార్యక్రమాలను పరిచయం జరిగింది. అలాగే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయవలసిందిగా సంబంధిత సచివాలయ సిబ్బందిలకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ఎంపీడీవో ఈఓఆర్డి పీఎంలో పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయం

-న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : లోక్ అదాలత్ కోర్టు ద్వారా పేదలకు ఉచితంగా అందుతుందని న్యాయవాది, సామాజికవేత్త డాక్టర్ నూక తోటి రవికుమార్ పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి గారి ఆదేశాల మేరకు ఇటీవల 15 రోజులపాటు మండలంలో దివ్యాంగ పిల్లల మీద ప్రత్యేక పరిశీలన చేశారు. ఆ సందర్భంగా ఆరోగ్య శాఖ , ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో లోక్ అదాలత్ ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ గ్రూప్ దృష్టిలోకి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. మండలంలోని రుద్రవరం గ్రామంలో శృతి అనే విద్యార్థిని అనారోగ్యంతో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ద్వితీయ సంవత్సరం పరీక్షను ఏదాది కాలంగా రాయలేకపోయింది. ఈ సమస్యను గుర్తించిన ఇంటిగ్రేటెడ్ లీగల్ గ్రూప్ సదరు కళాశాల యాజమాన్యంతో మాట్లాడి, మార్చి 7వ తేదీ నిర్వహించనున్న పరీక్షకు విద్యార్థిని హాజరయ్యేలా హాల్ టికెట్ అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది రవికుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కోర్ట్ పానెల్ అడ్వకేట్‌గా, పారా లీగల్ వాలంటీర్ పి.సతీష్‌తో కలిసి మండలంలోని 15 గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహించి దివ్యాంగ పిల్లల సమస్యలు తెలుసుకున్నామని తెలిపారు. విద్యార్థిని శృతికి హాల్ టికెట్ అందజేసిన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ పి. సతీష్, స్థానిక ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

పించన్ పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికి చేరుతుండడంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవానికి పెన్షన్లు అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మండలంలో7021 మంది పెన్షన్ దారులకు 3 కోట్ల 38 లక్షల8 వేల రూపాయలను పంపిణీ చేయడం జరి గింది అన్నారు. ఎంపీడీవో ఆర్ జనార్దన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పేద ప్రజల ముఖాలలో చిరునవ్వులు చిందే విధంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్లు అందిస్తున్నారని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడిపాటిపల్లి కట్ట కింద పల్లి గ్రామాలలో మార్చి నెల ఒకటిన ఇంటి వద్దకే పింఛన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ముఖాలలో చిరునవ్వులు చిందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు తెల్లవారిసరికి వారి గడప వద్దకు పెన్షన్లు అందజేసే ప్రక్రియను ప్రారంభించారని అందులో భాగంగానే ప్రతి నెల ఒకటో తేదీన ఇవ్వడం జరు గుతుందని అన్నారు వృద్ధులు వితంతువులు వికలాంగులు వారి బాధాసాధకులను గమనించిన ముఖ్యమంత్రి నేడు వారి ముఖాలలో చిరునవ్వులు చిందే విధంగా ప్రణాళికల రచించి వారికి పెన్షన్లు పెంచి ఇవ్వడం జరుగుతుందని అన్నారు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం అని ఎన్ని అవరోధాలు ఎదురైనా ముఖ్యమంత్రి వెనుకడుగు వేయరని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని అన్నారు ప్రతిపక్షాలు ఎన్ని మోసపూరిత మాటలు చెప్పినా ప్రజలు నమ్మవద్దని అన్నారు ఇప్పటికే కొన్ని పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నారని సూపర్‌సిక్స్ అమలు చేస్తారని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, యూనిట్ ఇంచార్జ్ వెన్న రమణారెడ్డి, బూత్ ఇంచార్జ్ గంజి రాజశేఖర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, ఈ క్రమంలో 21 పంచాయతీ నందు మరపగుంట్లలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొట్టాలపల్లి లో కొండు భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలట్), యేరువ చెంచి రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, సోము చౌదారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పెన్షన్ దారులు ప్రజలు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

ఎస్ఐ జి.కోటయ్య

విశాలాంధ్ర-పిసిపల్లి : మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని స్థానిక ఎస్సై జి కోటయ్య అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ తరపున జరుపుతున్న వారోత్సవా లలో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మహిళలు బాలికలకు మహిళా సహాయ కేంద్రం యొక్క ఆవశ్యకతను సమాజంలో మహిళలపై జరుగుతున్న అగత్యాలపై పోలీసులు తీసుకున్న చర్యలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలపై వేధింపులు సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులు ప్రస్తుతం పెరిగాయని బాధితుల్లో అధిక శాతం ఉన్నత విద్యావంతులు సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన మహిళలే ఉండటం విచారకరమన్నారు చాలామంది విద్యార్థినులు చిన్నప్పుడు బాగా చదివి కళాశాల జీవితంలో ఆకర్షణకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పిల్లలను ఉన్నత స్థాయిలో నెలపాలని కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. కష్టపడి బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాలను అడియాసలు చేయకుండా ఉన్నత శిఖరాలలో నిలవాలని ఆకాంక్షించారు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాల్సిందిగా కోరారు. స్థానిక ఎస్సై తో పాటు సిబ్బంది ఉన్నారు.

మహిళ పై దాడి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన దేగ రమణమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం జరిగింది. రమణమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండగా ముగ్గురు మహిళలు దాడి చేసి గాయపరిచారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య చికిత్సల కోసం పామూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

గాలికుంటు బ్రు సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాల ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామంలో పశువైద్యాధికారి వి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పశువుల్లో దూడలలో వచ్చేది గాలికుంటు, బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం పశువైద్యాధికారిని డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4నెలల నుంచి 8 నెలల వయసుగల పెయ్యాదోడలకు, బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు నాలుగు నెలలు పైబడిన పశువులన్నిటికీ గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలను వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం శనివారం నుండి ఈ నెల 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నీ నాలుగు నెలల పైబడిన దూడలకు పశువులకు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు., పోషకులు తమ పశు వులకు టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిటాల సుబ్బయ్య పరిటాల లక్ష్మణ్ ,పరిటాల లక్ష్మి, మైలమూరు ఏడుకొండలు ,పోలసాని నారాయణరెడ్డి లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి ,పశువైద్య సహాయకులు బి శ్రీనివాసులు, మెగావత్ శివాజీ నాయక్, కార్యాలయ సబార్డినేట్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి పశుపోషకులు పాల్గొన్నారు.

సమస్యలపై నగర పంచాయతీ కమిషనర్‌కి వినతి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నందు కమిషనర్ ఐ శ్రీనివాసులుకి సిపిఎం బృందం ప్రజా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గిద్దలూరు నగర పంచాయతీగా ఏర్పడి దాదాపు 14 సంవత్సరాలు అవుతుందని ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పార్కులు, మంచినీళ్లు ,డ్రైనేజ్ కాలువల నిర్మాణం కొన్ని ప్రాంతాలలో అపరిష్కృతంగా ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. 20 వార్డులలో కొన్ని ప్రాంతాలలో (అర్బన్ కాలనీ, వివేకానంద కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, నల్లగొండ బజారు తదితర కాలనీలు) డ్రైనేజీ సైడ్ కాలువలు పరిష్కారం కాలేదని, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ (ఆర్ఓ ప్లాంట్) ఒక్కటి కూడా లేదని సీపీఎం బృందం కమిషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది.

గిద్దలూరు నగర పంచాయతీ అభివృద్ధికి ,పై సమస్యల పరి ష్కారానికై కౌన్సిల్లో నిర్దిష్ట బడ్జెట్ రూపొందించి కౌన్సిల్ సమావేశంలో ఆమోదించాలని కోరడం జరి గింది. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు టీ ఆవులయ్య, నరసింహులు, డి తామస్, డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు పేస్‌లో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 3 మార్చి 2025 న శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు జరుగుతాయని ఈ ఎంపికలకు 2025 బ్యాచ్ బీటెక్ మెకానికల్ సివిల్ ఈఈఈ బ్రాంచ్ చదువుతున్న పురుషులు మరియు ఎంబీఏ చదువుతున్న పురుషులు అర్హులని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ తెలియజేశారు. అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె మూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి రెజ్యూమే కాపీ తో హాజరు అవ్వాలని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పశ్చిమ ప్రకాశం ప్రాణదాత అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో కేటాయింపులు సక్రమంగా కేటాయించకుండా రూ. 309 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని నిరసిస్తూ యర్రగొండపాలెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలను సవరించి తక్షణమే రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించి సత్వరమే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన దానిలో పూలు సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.359 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆర్ఆర్ ప్యాకేజీకి రూ.116 కోట్లు కేటాయించారు. 15 సంవత్సరాలకు కూడా ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. బడ్జెట్‌ను పూర్తి సమీక్షించి రూ.2000 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభీష్టాన్ని నెరవేర్చ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అలా కాని పక్షంలో తీవ్రమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణగౌడ్ మండల కార్యదర్శి నక్క తిరుపత య్య సీపీఐ నాయకులు షేక్ పీరా సాహెబ్,పిచ్చి రెడ్డి, కృష్ణారావు ,అన్వర్‌భాష ,జాన్ బాషా పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు నిధుల కోసం వినతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత జీవనధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2000కోట్లు కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి జీవి గురునాథం డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జట్‌ను పునః సమీక్ష చేయాలని కోరుతూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వెలిగొండ ప్రజెక్టుకు కేవలం 359 కోట్లు, ప్యాకేజికి 116కోట్లు మాత్రమే కేటాయించారని, ఈ కేటాంపులు జిల్లా ప్రజానీకాన్ని మోసగించడమే అన్నారు. ఇలా కేటాయింపులు ఉంటే ప్రాజెక్టు పూర్తికి కనీసం 15సంవత్సరాలకు కూడా పూర్తి కాకపోవచ్చని,కావున బడ్జట్ ను సమీక్షించి రూ.2000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. టి 5 కాలువను మారుమూల ప్రాంతమైన పుల్లలచెరువులోని చిన్న కండలేరుకు చేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి పదవి విరమణ సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్టిటి ఆడిటోరియం నందు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో మస్తాన్ నాయక్, మాట్లాడుతూ తన వృత్తి ధర్మాన్ని అంకితభావంతో పనిచేసి, తన వంతు కృషి చేశారని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, మరియు పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ రీతిలో నడిపించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని, అతని గురించి వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, దంపతులను, పూలమాలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంచంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-ఒంగోలు: చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో నాయి బ్రాహ్మణులకు పెద్ద పీట వేయడం పట్ల ఆ సామాజిక వర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒంగోలులోని ఎన్ టి ఆర్ భవన్ లో చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, నాయి బ్రాహ్మణ మాజీ డైరెక్టర్ పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర సాధికారక కమిటీ సభ్యులు పిల్లుట్ల సుధాకర్, ఒంగోలు నగర క్షౌర శాల సంఘం అధ్యక్షుడు అన్నవరపు వెంకటరావు, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిడమానూరి హనుమంత రావు, నిడమానూరి యలమంద పాల్గొన్నారు.

రైతాంగాన్ని నిరాశపర్చిన రాష్ట్ర బడ్జెట్

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2000 కోట్ల రూపాయలు కేటాయించాలని రైతాంగం కోరుకున్నది ఆ విధంగా కేటాయించి వెంటనే ప్రాజెక్టుని పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జుజ్జూరి జయంతి బాబు, పమిడి వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులను ఖాళీ చేయించడానికి 1000కోట్లకు పైగా అవసరం అవుతుంది మొదటి టన్నెల్ అడ్డంకులు తొలగించడానికి రెండవ టన్నెల్ పనులు కొనసాగించడానికి కాలువలు రిపేర్లు చేయటానికి వెయ్యి కోట్లు పైగా అవసరం అవుతుంది. కానీ బడ్జెట్లో కేవలం 359 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం రైతాంగాన్ని బాగా నిరాశపర్చింది కేవలం 15 కోట్లు కేటాయించడం ద్వారా ప్రాజెక్టు పనులు పూర్తికావు కనుక ప్రకాశం జిల్లాలోని ప్రాజెక్టులన్ని పూర్తి చేసే విధంగా నిధులు కేటాయింపు చేయవలసిందిగా బడ్జెట్లో సవరణలు చేయవలసిందిగా రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నది.

చట్టాలపై అవగాహన ఉండాలి

సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు : పోలీసులు మహిళలు కు కల్పించే చట్టాలపై అవగాహన ఉండాలని సిఐ ఎం భీమానాయక్ అన్నారు. శనివారం స్థానిక వివేక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులు స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఆయుధాలు, లాకప్ గదులు, వాటి పనితీరుతో పాటు పలు సెక్షన్లు, కేసులు, చట్టాలపై అవగాహన సిఐ భీమా నాయక్ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండకుండానే వివాహాలు జరపటానికి ప్రయత్నిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రేమ, ఇన్‌స్టాగ్రామ్, రీల్స్ వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడానికి అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రిమ్స్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ కళాశాలలు,పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, డి సి పి ఓ దినేష్ కుమార్‌పాల్గొన్నారు.

అంకెల గారడీగా బడ్జెట్

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్

విశాలాంధ్ర-ఒంగోలు: 2025 -26 బడ్జెట్ కేవలం అంకెల గారడీల ఉందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యా యువజన రంగాలకు పెద్దపీట వేస్తాము అని చెప్పిన కూటమి ప్రభుత్వం దాని గురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం చాలా దుంర్మార్గకరం. విద్యారంగానికి సంబంధించి ఏ మాత్రం నిధులు కేటాయించలేదు, అలాగే యువతకు సంబంధించి యువజన నైపుణ్య శిక్షణ ఉపాధి రుణాల కోసం 10శాతం నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. మేం అధికారంలోకి వస్తున్నంగానే నిరుద్యోగ భృతి ఇస్తానన్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి కి బడ్జెట్లో ఏమాత్రం నిధులు కేటాయించలేదు కనీసం నిరుద్యోగ భృతి 10 శాతం నిధులు కేటాయించాలి. నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎవరికి కూడా ఆశాజనకంగా లేని బడ్జెట్ గా కనబడుతుంది అని అన్నారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలి, అలాగే కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీల్లో కొన్నింటిని పట్టించుకోలేదని, కొన్నింటికి మాత్రమే అరకొర నిధులు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో బడ్జెట్ వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పోరాడుదాం

పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పోరాడాలని, సమాజంలో విచ్చలవిడిగా స్త్రీలపై జరుగుతున్న లైంగిక హింసను ప్రతిఘటించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనాలు కోసం, ఆరోగ్య సంరక్షణ హక్కుల కోసం, విద్య కోసం, సమాజంలోనూ ఇంట్లో ఉన్న వివక్షత కు వ్యతిరేకంగా ఉద్యమించాలని బి పద్మ కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని మోదీ ప్రభుత్వం వాటిని పక్కదోవ పట్టించడం కోసం కుంభమేళాలు తదితర మత కార్యక్రమాల ద్వారా కాలం వెళ్ళబుచ్చుతుందన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా మార్చి 8న ఒంగోలు ఎన్జీవో హోమ్ లో జరుగుతున్న పిఓడబ్ల్యు రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కూడా ఆమె కోరారు. ఈ సభ సందర్భంగా ఈరోజు జిల్లా కార్యాలయంలో పిఓడబ్ల్యు పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోని జిల్లా కమిటీ సభ్యులు పద్మ,అమ్మాజీ, సుజాత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అనంతవరం బండోడి చెరువుకు
బొప్పూడి లిఫ్టు నుంచి తాగు నీరు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు చొరవతో అనంతవరం గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామా రావు, కొరటాల వంశీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని బండోడి చెరువుకు బొప్పూడి లిఫ్ట్ ద్వారా తాగునీటిని నింపు తున్నారు.రక్షిత నీటి సరఫరా పథకానికి నీరు అందించే చెరువులో నీరు అడుగంటటంతో గ్రామ నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి గ్రామ నాయకులు తీసుకు వెళ్ళగా ఆయన వెంటనే స్పం దించి, చెరువును తాగునీటితో నింపాలని,అధికారులను ఆదేశించారు.తమ సమస్యను సత్వరమే పరిష్కరించడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. చెరువు కట్టపై మందుబాబులు వేసిన చెత్త, ప్లాస్టిక్ కవర్లను, చెరువులోని చిల్ల చెట్లను,పంచాయతీ సిబ్బంది చేత, తొలగించి, చెరువు మొత్తం శుభ్రం చేసి బ్లీచింగ్ చెల్లించారు.పోలీసు శాఖ వారు స్పందించి చెరువు కట్టపై ముందు తాగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తునారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని జిల్లా మలే రియా నివారణ అధికారి డాక్టర్ గోపీనాథ్ వైద్య సిబ్బందికి సూచిం చారు. మండలంలోని మణికే శ్వరం గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఆరోగ్య కేంద్రం వద్ద మురుగు కాలవ ఉండడాన్ని గమనించి వెంటనే కాలువ పూడికతీత పనులు చేపట్టాలని ములుగు నీరు నిలవ ఉండడం ద్వారా లార్వా వ్యాప్తి చెంది దోమలు ప్రబలి విష జ్వరాలు త్వరగా వచ్చే ప్రమాదం ఉందన్నారు.ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించి చికెన్ గున్యా, మలేరియా, డెంగీ, విష జ్వరాలు బారిన పడకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి కారి హరికృష్ణ, వైద్యులు మల్లిక, ఏఎన్ఎం శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు

- పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - చీరాల : సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని బాపట్ల ఎంపీ, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. చీరాల పట్టణం లోని 8వ వార్డ్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజారంజక పాలనే కూటమి లక్ష్యమని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తో ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెరువయ్యారన్నారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి వారి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లిడ్ కాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహశీల్దారు గోపి కృష్ణ, అధికారులు,పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులో దూకిన గుర్తు తెలియని వ్యక్తి

- రెస్క్యూ బృందం గాలింపు

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాగర్లమూడి గ్రామంలోని ఎస్సీ కాలనీ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి చెరువులో దూకటం గ్రామ స్తులు చూడటంతో అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న చీరాల అగ్నిమాపక అధికారులు, తాహశీల్దార్ బ్రహ్మయ్య,వీఆర్వో కోటేశ్వరరావు,ఎస్సై మాల్యాద్రి చెరువు వద్ద పరిశీలిస్తున్నారు.రెస్క్యూ టీం చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. అతడి సమాచారం పూర్తిగా తెలిసి ఉండలేదు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతుంది.పెద్దలు వెంకటస్వామి, అన్వేష్ ఉన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని చీరాల డిఎస్పీ మొహమ్మద్ మొయిన్ అన్నారు.చీరాల విజ్ఞాన భారతి పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల వలన విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా తయారయ్యి దేశానికి సేవ చేస్తారన్నారు.విద్యార్థులు తయారు చేసిన అమరావతి స్మార్ట్ సిటి,ఫైర్ రోబో టిక్, గ్యాస్ లీకేజి డిటెక్టర్,వంటి ప్రదర్శనలు అద్భు తంగా ఉన్నాయని విద్యార్థిని,విద్యార్థులను అభినం దించారు. మండల విద్యాశాఖాధికారి పుల్లెల సుబ్ర హ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో

శ్రమించి ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకిస్తుంటే సమాజానికి మంచి శాస్త్రవేత్తలు తయారయ్యి దేశా నికి మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చేలా ఉన్నారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కరిమల్ల అధ్యక్షత వహించగా డైరెక్టర్ మేజర్ టీ.రోశయ్య,ఎం.బ్రహ్మయ్య,జి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రద ర్శనల వలన విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా తయారయ్యి దేశానికి సేవ చేస్తార న్నారు. విద్యార్థులు తయారు చేసిన అమరావతి స్మార్ట్ సిటి,ఫైర్ రోబోటిక్,గ్యాస్ లీకేజి డిటెక్టర్, వంటి ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని విద్యా ర్థిని విద్యార్థులను అభినందించారు. మండల విద్యా శాఖాధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో శ్రమించి ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకిస్తుంటే సమా జానికి మంచి శాస్త్ర వేత్తలు తయారయ్యి దేశా నికి మంచిపేరు ప్రఖ్యా తలు తెచ్చేలా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కరిమల్ల అధ్యక్షత వహించగా డైరెక్టర్ మేజర్ టీ.రోశయ్య, ఎం.బ్రహ్మ య్య, జి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు తెచ్చు కోవాలంటే అది ఒక విద్యతోనే సాధ్యమని విద్య ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించ వచ్చు అని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కే.హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధిం చాలనే దృఢ సంకల్పం, కృషి, పట్టుదలతో చదివితే విజయం సొంతమవుతుం దన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు 10వ తరగతి పునాది లాంటిదని ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని చదివితే ఉన్నత శిఖరాలు అవరోదిం చవచ్చున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు తమ ప్రతిభతో గ్రామం గర్వించేలాగా ఎదగాలని, తద్వారా తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువుకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవచ్చున్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువులో పోటీతత్వం అల వర్చుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు.17వ తేదీ నుంచి జరుగు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు సత్తా చాటి అత్యుత్తమ మార్కులతో జిల్లాలోని బల్లికురవ జిల్లా పరిషత్ హై స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఆయన కోరారు.ఫేర్వెల్ ఫంక్షన్ పురస్కరించుకుని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా వారోత్సవాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి గ్రామంలో మహిళా వారోత్స వాలను సూపర్వైజర్ సుజాత ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ తేదీ నుండి 8 వరకు మహిళా వారోత్సవాలు జరుగు తాయని, బాలింతలు పౌష్టికా హారం తీసుకోవడం వలన బిడ్డ ఎదుగు దలకు, తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బెల్లం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు శ్యామ్ సుందరి, పద్మ, సరోజినీ, అంగన్వాడీలు పి.నాగరాజ, టి.త్రివేణి, కే.సుజాతమ్మ, పి.సునీత పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు
977 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకిలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలకు 1020 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 977 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 43 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలకు అద్దంకిలో మూడు సెంటర్లను కేటాయించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - చీరాల : పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని చీరాలలోని కస్తూరిబా గాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్‌రావు అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ల వారీగా విద్యార్థుల గ్రూప్ ఫోటోలు,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు పీవీ బాబు, హైమావతి, అపర్ణ, సుజాత, జయచంద్రబాబు, శ్రీనివాస రావు, కృష్ణారెడ్డి, ప్రభాకరరావు, సుబ్బయ్య, సమాధానం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవా లను నిర్వహించారు. సీఐ ఆరా ధ్యుల సుబ్బరాజు మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధి కారుల ఆదే శాల మేరకు పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వారోత్సవా లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో మహి ళల కోసం ప్రత్యేకంగా ఉమెన్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. ఈ డెస్క్‌లో మహిళ ఏఎస్సైని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం స్టేషన్‌కు వచ్చు మహిళల సమస్యలను పరిష్కారం చేస్తామ న్నారు. మహిళలు నిర్భ యంగా హెల్ప్ డెస్క్‌లో వారి సమస్యలను విన్నవిం చుకోవచ్చు న్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థినిలకు వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.విద్యార్థినిలకు వారికి ఉన్న హక్కులు, చట్టాల గురించి సీఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హేమ మాధురి, ఏఎస్సై వెంకటేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 02 । మార్చి । 2025

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

విశాలాంధ్ర - అద్దంకి : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మోహనరావు పశు పోషకులకు సూచించారు. టీకాల వేసే కార్యక్రమాన్ని శనివారం అద్దంకిలో ప్రారంభించారు. ఏడి మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నివారణ పథకంలో భాగంగా ఈనెల 1 నుంచి 30 వరకు అద్దంకి,కొరిశపాడు మండలాలలోని గ్రామాలలో పశుపోషకుల ఇళ్లకు వెళ్లి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో రోటరీ ట్రెజరర్ శ్రీనివాసరావు సౌజన్యంతో శనివారం జెడ్‌పి హెచ్ స్కూల్‌లో పట్టణంలోని విజయ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎలగా జగన్‌మోహనరావు, డాక్టర్ గాయత్రి ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత సమస్యలు ఉన్న విద్యార్థులకు వైద్యులు పరీక్షల నిర్వహించి తగు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులం దరికీ టూత్ బ్రష్, పేస్ట్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరు మురళి, సంధిరెడ్డి శ్రీనివాస రావు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, దివాకర దత్తు, నర్రా శ్రీలక్ష్మి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - పర్చూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నంభోట్లవారిపాలెంలో వారోత్సవాలు ప్రారంభమైయ్యాయి. మహిళలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని చిన్నారి శాన్వి పేరుపై మొక్కను నాటారు. ఆడబిడ్డకు జన్మనిచ్చిన దేవరకొండ ధనలక్ష్మీ ని సత్కరించారు. మహిళా ఉద్యోగులు కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నపూర్ణ, సర్పంచ్ అనంతలక్ష్మీ, విఆర్ఓ అనూష, ఏఎన్ఎం బంగారమ్మ, సచివాలయ సిబ్బంది ఉమామహేశ్వరి, నాగేశ్వరి, కార్యకర్తలు ఉన్నారు.

మహాప్రస్థానం అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు వాస్తవ్యులు ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ చల్లా రోజారావు ధర్మపత్ని డాక్టర్ చల్లా ప్రగతి మూడు లక్షల రూపాయల భారీ విరాళాన్ని వారి బంధువుల ద్వారా శనివారం అందజేశారు.రాజారావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసినట్లు బంధువులు తులసి భూచంద్రరావు,తులసి శ్రీనివాసరావు (ఆర్టీసీ),తులసి భువనేశ్వర రావు, చల్లా బాబు తెలియజేశారు. మహాప్రస్థానంలో భారీ షెడ్డు వీరి పేరు మీద నిర్మించినట్లు నిర్వాహకులు కటారి సురేంద్రబాబు తెలియజేశారు. కమిటీ సభ్యులు దాతలకు వారి బంధువులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగిసెట్టి ఆంజనేయులు, ఒగ్గిసెట్టీ నరసింహం, గడ్డిపాటి శ్రీనివాసరావు, లగడపాటి శంకర్‌లు పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలనే పి4 లక్ష్యం

- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే పి4 లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు.ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాల సర్వే,పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ కార్యక్రమంపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలు,తహసిల్దార్లకు స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా శనివారం అవగాహన, శిక్షణ కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. సమాజంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించడం కోసం ఈనెల 8 తేదీ నుంచి 18వ తేదీ వరకు సర్వే చేయాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది ద్వారా సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. సమాజంలో 20 శాతంగా ఉండే నిరుపేదలైన కుటుంబాల వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. అత్యంత ఉన్నతమైన ఆదాయం పొందుతున్న కుటుంబాలు సమాజంలో పది శాతం ఉన్నట్లు అంచనాల మేరకు ప్రాథమిక సర్వే చేయాలన్నారు. పి4 సర్వే ద్వారా గుర్తించిన నిరుపేదలకు అత్యంత ఆదాయం పొందుతున్న కుటుంబాల నుంచి ఆర్థిక చేయూతనందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 8వ తేదీన ప్రారంభించనుందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వనరులను సమకూర్చడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో సుమారుగా 90 వేల కుటుంబాలు ఆర్థికంగా అత్యంత వెనుకబడి ఉంటాయన్నారు. వీరి వివరాలను సచివాలయాల సిబ్బంది పక్కాగా మొబైల్ యాప్‌లో పొందుపరచాలన్నారు. సర్వే ప్రక్రియ జాగ్రత్తతో ప్రకడ్బందీగా నిర్వహించాలన్నారు. నిరు పేదల సర్వే వివరాలను గ్రామసభలలో ప్రకటించిన తదుపరి ప్రజల ఆమోదంతోనే నిర్ధరణ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మొబైల్ యాప్ ద్వారా సర్వే వివరాలను సచివాలయాల సిబ్బంది నమోదు చేయాలని ఆదేశించారు. కులాలకు సంబంధం లేకుండా నిరుపేదలను గుర్తించడం కోసం 27 రకాల ప్రశ్నలతో వారి వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. అందులో కీలకమైన ఏడు రకాల ప్రామాణికల ఆధారంగా అత్యంత నిరుపేదలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. సర్వే నిర్వహించే సచివాలయాల సిబ్బందిని ఎంపీడీ వోలు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సర్వే కార్యక్రమం, యాప్ పనితీరుపై తొలుత అధికారులు,తదుపరి మండల స్థాయిలో సచివాలయాల సిబ్బందికి శిక్షణలు ఇవ్వాలన్నారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అదికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

మహిళ సాధికారతతోనే మహిళలకు మనుగడ

విశాలాంధ్ర - మార్టూరు : సమాజం లోని అన్ని రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిరూపించుకుంటున్న నేటి ఆధునిక మహిళ పూర్తిస్థాయి మహిళా సాధికారత సాధించినప్పుడే మహిళలకు గౌరవమని ఐసిడిఎస్ పర్చూరు ప్రాజెక్ట్ ద్రోణాదుల సూపర్వైజర్ కె.పద్మ అన్నారు.ఈ నెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను మండలంలోని జొన్న తాళి అంగన్వాడి కేంద్రంలో ప్రారంభిస్తూ ఆమె స్థానిక మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రభుత్వ యుపి పాఠశాలలోని బాలికలకు మహిళలకు ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలు పట్ల అవగాహన కల్పించి బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను గురించి తెలియజేశారు. బాలికల చేత మొక్కలు నాటించి బాలింతల నివాసాలకు వెళ్లి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక అంకమ్మ, ఉపాధ్యాయురాలు ప్రసన్న, అంగన్వాడి కార్యకర్తలు కె.కోటేశ్వరమ్మ, సుజాత, ఆశా వర్కర్ జాయ్, ఏఎన్ఎం శ్యామల పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో చదవాలి

విశాలాంధ్ర - రేపల్లె : నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపల్లె మండలం నల్లూరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్యాడ్లు పెన్నులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివ రామ కృష్ణ మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన అంశాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులు పొందడానికి అవకాశం ఉందని వీరవల్లి శివరామకృష్ణ పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు స్వర్ణ లత ,కే. ప్రభాకర్‌రావు, నిరంజన్, కుమారి,అమీర్నేని ప్రవీణ్, శ్యామ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - రేపల్లె : అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేపల్లె సీఐ మల్లి ఖార్జునరావు పట్టణములోనీ రెండవ వార్డ్‌లో ఉన్న గురుకుల పాఠశాలలో శనివారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్ర మములో డాక్టర్ లీలాకృష్ణకుమారి, డాక్టర్ వీరేశలింగం, శివన్నారాయణ, స్టాఫ్ నర్స్,ప్రిన్సిపాల్ గిరిజా కుమారి, సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అనారోగ్యంగా ఉన్నవారికి మందులు ఉచితముగా పంపిణీ చేశారు.ఆరోగ్య ఉండడానికి విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వివరించారు.

ఆర్డీవో గ్లోరియా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజుతోట ఎస్టీ కాలనీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా పాల్గొని పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రవీణ రాణి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదునకు రేపటితో ఆఖరు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలోని రైతులందరూ ఈ నెల 3 లోపు పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్‌బాబు అన్నారు.శనివారం ఆయన రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండల రైతులు 97శాతం మంది మాత్రమే రెండో పంట నమోదు చేయించారని,78శాతం మాత్రమే ఈ కేవైసీ పూర్తి చేశారని ఆయన అన్నారు. మిగిలిన రైతులకు కూడా మూడో తేదీలోగా గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందవచ్చున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర – బాపట్ల : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్ర శాంత వాతావరణంలో జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బాపట్లలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక బాపట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రా నికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు.ఆ కేంద్రంలో 357 మంది విద్యార్థులను కేటాయిం చగా, హాజరు,గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,357 విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకావాల్సి ఉందన్నారు. 36 పరీక్షా కేంద్రా లలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయన్నారు.తొమ్మిది వేల 927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కలెక్టర్ చెప్పారు. మిగిలిన 430 మంది విద్యార్థులు గైర్హా జరైనట్లు తెలిపారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘ టనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో తొలిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు. ఈ పరీక్షలను అధికారులు పకడ్బం దీగా నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఆర్డీఓ పి.గ్లోరి యా, తహసీ ల్దార్ సలీమా, కళాశాల ప్రధానా చా ర్యులు జి.కోటేశ్వరరావు, సిఎస్‌టి.భవాని ఉన్నారు.

ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర – మార్టూరు : ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిం చాలని రాయల్ స్కూల్ డైరెక్టర్ పి.రవీంద్రబాబు అన్నారు. శనివారం రాయల్ స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్ అట్టహాసంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి పెద్దన గుడి మండల విద్యాశాఖ అధికారి సిహె చ్ గోపిరావు, బాపయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. రాయల్ హైస్కూల్ చదివిన విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ కలిగి ఉం టారని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల బాపయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజారావు,సంస్థ ఇంచార్జ్ మధుబాబు, టి.సాంబయ్య, ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, పేరం స్వప్న ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పశు సంపదను కాపాడాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : అంటువ్యాధుల నుంచి పశు సంపదను అధికారులు కాపాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభ సూచికగా గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు.శనివారం స్థానిక కలెక్టరే ట్‌లోని సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై సంబంధితశాఖల అధికారులకు సూచనలు చేశారు.పశు సంపదను పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత పశువైద్యాధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. ఈనెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగానే పశు వులకు వేస్తామన్నారు.గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు,బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను పశువులకు వేస్తామన్నారు.పశు సంపద సంరక్షణకు పశు పోషకులు సహకరించాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా వస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టుకు రూ. 2 వేలకోట్లు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర – త్రిపురాంతకం : రాష్ట్ర బడ్జెట్లో పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కు 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రకాశం కార్యదర్శి వీరారెడ్డి డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం శనివారం రైతు సంఘం వై పాలెం కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరి గింది. ఈసందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాం తానికి సంజీవని అయినా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదుగుదల కావాలంటే వ్యవసాయం అభివృద్ధి జరగాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి నిర్మాణం జరగాలంటే 2వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలన్నారు. నిర్వాసితులు ఇవ్వ వలసిన నిధులే వెయ్యి కోట్లు అవసరమని ప్రముఖ పత్రికలో వస్తున్న మాట వాస్తవమని అన్నారు. అలాం టపుడు నిర్వాసితులకు, మరమత్తులకు ఇచ్చిన బడ్జెట్ ఎలా సరిపోతుందని ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారులు ప్రముఖ పత్రికలలో 309 కోట్ల రూపా యలు నిధులు కేటాయిం చా రన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లా డుతూ పశ్చిమ ప్రకాశం జిల్లాలోని పుల్లలచె రువు, దోర్నాల ప్రాంతాలలో వెయ్యి అడుగులు వేసిన నీళ్లు పడని పరిస్థి తులు చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. నమ్మకం ఉంటే బడ్జెట్లో సరిపడా నిధు లు ఎందుకు కేటాయిం చలేదు అన్నారు. వెంటనే పునః సమీక్ష చేసుకొని నిధులు కేటాయిం చాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమం చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో రైతులు కోటయ్య, అల్లాబక్షు, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సిఐ భీమా నాయక్ అన్నారు. ఈనెల 8న తేది అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ తరపున జరుపుతున్న వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను వివేక ,ఒమేగ విద్యాసంస్థల విద్యార్థినులు సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ ఎం భీమా నాయక్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులు ప్రస్తుతం పెరిగాయని, బాధితుల్లో అధిక శాతం ఉన్నత విద్యావం తులు సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన మహిళలే ఉం డటం విచారకరమన్నారు. విద్యార్థినులు చిన్నప్పుడు బాగా చదివి కళాశాల జీవితంలో ఆకర్షణకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి బాగా చదివి తల్లిదండ్రుల ఆశ యాలను అడియాసలు చేయకుండా ఉన్నత శిఖరాలలో నిలవాలని ఆకాంక్షిం చారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

వెలిగొండ ప్రాజెక్టుకు మొండిచేయి

బడ్జెట్‌లోఅత్తెసరు నిధుల కేటాయింపునకు నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో రూ. 2,000 కోట్ల కేటాయించవలసిన ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ .359 కోట్లు మాత్రమే కేటాయింపులకు నిరస నగా శనివారం సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని కోర్ట్ సెం టర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ప్రాజెక్టు పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం నశించాలని, పశ్చిమ ప్రాంత ప్రజల్ని మళ్లీ మోసం చేయడానికి సిద్ధమైందని, పశ్చిమ ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఏమాత్రం ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో రూ 2,000 కోట్ల కేటాయించాలని వామ పక్షాలు డిమాండ్ చేశాయి. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలని, మొదటి టన్నెల్ ద్వారా 2025 సంవత్సరం వరద సీజన్‌కి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, సిపి ఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు డి. సోమయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత తక్కువ ఖర్చుతో, 80% పైగా పూర్తయిన శ్రీ పూల సుబ్బయ్య వెలి గొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో మొండి చేయి చూపించడం దుర్మార్గమని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉన్నట్లయితే ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు వెంటనే కేటాయించి, పెం డింగ్ పనులు పూర్తిచేసి, 2025 వర ద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనం తరం బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్.కె కాసిం, చిత్తారి పెద్దన్న, గుండాల కాశయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డీకే రఫీ , సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనా గయ్య, సిపిఎం నాయకులు జవ్వాజి రాజు, పందిటి రూబేను ,షేక్ నన్నేసా, ఏనుగుల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

రైతు విశిష్ఠ సంఖ్య నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని హసనా బాద్ గ్రామంలో రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్ర మం అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ రైతులకు ఈ పథకం ముఖ్య ఉద్దేశం గురించి అవగాహనా కల్పించి, ప్రతి రైతు ఈ సంఖ్య నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే పథకలైన అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ పోషకాలు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, సున్నా వడ్డీ పంట రుణాలు ఇలాంటి పథకాలు రావాలంటే తప్పనిసరిగా నమోదు సంఖ్య చేసుకోవాలని రైతులకు తెలిపారు. కావున ఇప్పటికి నమోదు చేసుకొని రైతులు మీ యొక్క రైతు సేవా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పట్టా దారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్,శివ నాయక్ రైతులు పాల్గొన్నారు.

ఏజెన్సీలకు అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించాలి

విశాలాంధ్ర- చీమ కుర్తి : ఆప్కో ఉద్యోగులు కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలుకు అప్పగించా లని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణ యాన్ని ఉపసంహరిం చుకోవాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణ కార్యదర్శి పి పద్మ అధ్యక్షులు జరిగిన ఈ ధర్నాలు సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు మాట్లా డుతూ కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరుతుంటే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆపుకోను రద్దుచేసి కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలు అప్పగించాలని నిర్ణ యించడానికి సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించేసి మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ ఏఎన్ఎంఆర్ కార్మికు లను పర్మినెంట్ చేయాలని బదిలీల కోవిడ్ కార్మికులను పూర్తి వేతనాలు ఇవ్వాలని గత సంయకాలపు పొందాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏడుకొండలు, కోటేశ్వరరావు, నాగయ్య,అరుణ, చెన్నమ్మ ,కోటేశ్వరి, శ్రీను,గోవింద్,దాసు, వెంకటేశ్వర్లు, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంతాని మురళీధర్‌రావు పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర – రేపల్లె : కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు పుట్టినరోజు వేడుకలు రేపల్లె టీడీపీ కార్యాలయంలో శనివారం ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మురళీధర్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు అనగాని శివప్రసాద్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి గూడపాటి శ్రీనివాస రావు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి అన్నారు. జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టీస్‌కి ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలోకి పంపడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాటు సారా వినియోగంపై అవగాహన సదస్సు

- అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా సేవించడం ఆరోగ్యానికి హానికరం అని ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌కె.విజయ అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నిజాంపట్నం, దిండి పంచాయతీ పరిధిలోని పరిశావారిపాలెం గ్రామాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిశుభ్రంగా,అశాస్త్రీయ పద్ధతిలో నాటు సారా తయారు చేయడం వల్ల ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండటంతో నాటు సారా తాగే వారి ఆరోగ్యం క్రమంగా క్షీణించి వారితో పాటు వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతింటాయని చెప్పారు.నాటు సారా అమ్మడం,తయారు చేయడం,రవాణా చేయడం,కలిగి ఉండటం చట్టరీత్యా నేరమన్నారు.అలా చేసిన వారికి 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ.5 లక్షలు విధించడం జరుగుతుందన్నారు.నాటు సారా తయరీ, రవాణా, అమ్మకం, ముడి పదార్థాల అమ్మకాల గురించి ఎవరికైనా సమాచారం ఉంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ సెల్ 9490455599,9440902477 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14405లకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ మార్తురి శ్రీరామ ప్రసాద్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలతో అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వేమూరు : మహిళలకు అత్యవసర సహాయం కోసం పోలీసు ఉమెన్స్ హెల్ప్ డెస్క్‌కు సమాచారం అందించాలని వేమూరు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు. జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు పోలీస్ ఉమెన్స్ హెల్ప్ డెస్క్అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందించే విషయాలపై అవగాహన కల్పించారు.ఎవరైనా పాఠశాలల్లో,కళాశాలలో విద్యార్థినుల పట్ల అనుచిత ప్రవర్తన కలిగించే విధంగా ప్రవర్తిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.అదేవిధంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : వేసవికాలం దృష్ట్యా జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్లో అన్ని మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య వలన జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణ కెనాల్ నుండి మార్చి 7వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందన్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ కెనాల్ నుండి మార్చి 15వ తేదీ వరకు నీరు విడుదల అవుతుందని ఆయన తెలిపారు. వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అధికారు లకు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను ఈ నెల 7వ తేదీ నాటికి నీటితో నింపి నిండుకుండలా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల 7వ తేదీన సాయంత్రం నాటికి ట్యాంకుల యొక్క నీటి సామర్థ్యం, నీటితో నింపిన లెక్కలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలోని ట్యాంకుల వివరాలను ఎస్ఇఆర్ డబ్ల్యూఎస్,పట్టణ ప్రాంతంలోని ట్యాంకుల వివరాలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు.జిల్లాలో నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు విషయంలో ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఏర్పడినట్లు తెలిసిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు . ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు నీటి సరఫరా వివరాలు తెలుసుకొని వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంత రాజు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

సృష్టికి ఆధారం మహిళ

- అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : సృష్టికి ఆధారం మహిళ , మహిళగా పుట్టినందుకు గర్వపడాలని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ విద్యార్థినిలకు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధికారులు ఈ నెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు మహిళ సాధికారిక వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు శనివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో రక్తదాన,వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ హాజరయ్యారు. రక్త దానం చేసిన వారిని అభినందించి పళ్ళు,పళ్లరసం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కులు, సమానత్వం సాధన కోసం సుమారు 18 వేల మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని లింగ వివక్షతకు తావులేకుండా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ప్రచారాలను, మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలను మార్చి 1 నుండి మార్చి 08వ తేది వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామన్నారు. విద్యార్థినిలు తమ తల్లి దండ్రులను గౌరవించాలని, వారి సూచనలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహిళలకు రక్షణ కల్పించేందు కు,వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేం దుకు జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతమైన చర్యలను తీసుకుంటుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి

ప్రత్యేకంగా ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని, దీనిలో మహిళా పోలీస్ అధికారి ఉంటారని వారికి మహిళలు స్వయంగా వెళ్లి ఫిర్యాదు అందజేసి వారి సమస్య లను స్వేచ్ఛగా తెలుపవచ్చున్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ హెల్ప్ లైన్ నెంబర్ 181కు కాల్ చేసి వారి సహాయాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పీ విజయ సారథి, బాపట్లటౌన్,రూరల్,రూరల్ సర్కిల్ సీఐలు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ, ఆర్.ఐ మౌలుద్దీన్, ఏఆర్ ఎస్ఐ శ్రావ్య,డాక్టర్ త్రివేణి,డాక్టర్ మౌనిక,సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎన్ నారాయణ బట్టు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల, కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత నెల 27న జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటమి భయంతో దొంగ ఓట్లు వేయించి ఎన్నికల్లో అడ్డదారిలో గెలవాలనే ప్రయత్నాలను అడ్డుకున్న పిడిఎఫ్ మద్దతుదారుడైన ఎస్.అనిల్ కుమార్‌పై దాడి చేసిన పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని కోరుతూ రాజకీయ,ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం పట్టణ సిఐ రాంబాబుకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య వినతి పత్రం అందజేశారు.అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద రాజకీయపక్షాలు,ప్రజా సంఘాల నాయకులతో కలిసి గంగయ్య విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను అడ్డుకొని రిగ్గింగ్‌కు పాల్పడుతున్న టిడిపి నాయకులను ప్రతిఘటించిన పిడిఎఫ్ కార్యకర్త ఎస్.అనిల్ కుమార్‌పై తీవ్రమైన దాడి చేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని గత నెల 27న ఎన్నికలు జరిగిన రోజే పట్టణ పోలీసులు ఫిర్యాదు చేసామని పేర్కొన్నారు. ఇది నాన్ కాగనైజ్ బుల్ నేరం (జరిగిన సంఘటన గుర్తించడానికి సరిపడా సమాచారం లేకపోవడంతో) కేసు నమోదు చేయలేకపోతున్నామని సిఐ రాంబాబు చెబుతున్నారన్నారన్నారు. టిడిపి నాయకులు 144వ సెక్షన్ ఉల్లంఘించవచ్చు, నేరుగా పిడిఎఫ్ కార్యకర్తపై దాడి చేయవచ్చు,సిఐ సమక్షంలోనే ఆ విధమైన దాడి జరిగితే అది నేరం కాదని స్వయంగా సిఐ రాంబాబు అది పరిగణలోకి తీసుకోవలసిన నేరం కాదని దీనిపై ఆలోచిస్తామనే పద్ధతిలో మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. పోలింగ్ రోజు గుంపులను చెదరగొట్టడానికి గాని,144 సెక్షన్ అమలు చేసి శాంతి భద్రతల్ని కాపాడటం,దొంగ ఓట్లు వేసే వారిని నిలువరించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు సిఐ చేపట్టలేద న్నారు. దాడి జరిగాక ఈ పద్ధతిలో మాట్లాడటం చాలా దుర్మార్గం అన్నారు. అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపల శ్రీనివాసరావు పై కేసు నమోదు చేయాలని రాజకీయ, ప్రజా సంఘాల నాయకు లతో సిఐని కలిసి సందర్భంలో తన వైఖరి వివరించిన పద్ధతిని, ఆయన ఆలోచనలను విరమించుకోవాలన్నారు. అనిల్‌కుమార్‌పై దాడి చేసిన శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని తీవ్రమైన ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గంగయ్య హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి నాయకులు ప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వర రావు,బీఎస్పీ నాయకులు గద్దం ఏలియా, జై భీమ్ పార్టీ నాయకులు పర్రె కోటయ్య, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకులు గుదె రాజా రావు, కొచ్చర్ల వినయ్‌రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, వృత్తిదారుల సంఘం నాయకులు కొండయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నూతనపాటి కోటేశ్వరరావు, వై. భాస్కర రావు,కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు.